www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 22 ఫిబ్రవరి 2023 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు: 8

# ఆ బావుల్లో పడి చస్తేనే స్పందిస్తాం !

## అంతవరకు..... నో



- రోడ్ల పక్కనే మృత్యు బావులు పట్టని అధికారులు
- ప్రమాదం జరిగితే తప్ప పట్టించుకోరా.... ?
- మెండోరా సంఘటన మర్చిపోయారా... !
- ఆర్మూర్ నుండి ఆలూరు నందిపేట్ వెళ్లే మార్గం
- ప్రధాన రోడ్డుకు మురా దూరంలోనే బావులు
- అదమరిస్తే క్షణాల్లోనే వైకుంఠధామం..



**ఆర్మూర్,జనవరి 21( నినాదం న్యూస్):** ఆర్మూర్, ఆ బావుల్లో పడి చస్తేనే స్పందిస్తాం అంతవరకు ...నో బిక్కు బిక్కు మంటున్న ప్రయాణికులు స్థానికులు పట్టణకేంద్రంనుండి ఆలూరు, నందిపేట్, గ్రామాలకు వెళ్లే ప్రధానమార్గం మాలపల్లె ఇస్సపల్లి మధ్యన రోడ్డుకు ఒక మీటర్ అంత దూరంలోనే రెండు బావులు ఉన్నాయి వాటికి ఎలాంటి కంచె కానీ గోడకాని లేదు అదుపుతప్పి పదమరిస్తే క్షణాల్లోనే బావిలోవాహనాలు పడిపోయే ప్రమాదం పొంచిఉందిదగ్గరగావెళ్తే కానీ ఆ బావిలు కనబడవు చుట్టూఎలాంటి ప్రమాణ హెచ్చరికల బోర్డులు కూడాలేవుగతంలో బాల్కొండ మండలంమెండోరా గ్రామానికిచెందినప్రయాణికులుఆటో లోవెళుతుండగాఆటోడ్రైవర్ నిర్లక్ష్యంతోప్రమాదవశత్తురోడ్డు పక్కనే ఉన్న వ్యవసాయబావిలోఆటోపడి ఆటోలో ఉన్న ప్రయాణికులు పిల్లల తో సహా పదిమంది వరకు మృతి చెందిన సంఘటన మరిచిపోయినట్లే నా అలాంటి సంఘటనలు జరగకుండా రోడ్డు పక్కనే ఉన్నటువంటి బావుల దగ్గర దృఢంగా సిమెంట్ కూడా కట్టడం ద్వారా ప్రమాదాలను నివారించడానికి ఉపయోగపడుతుంది ఆర్మూర్ నుండి వందల సంఖ్యలో వాహనాలు బస్సులు ఆటోలు కార్లు టూవీలర్స్ లారీలు భారీ వాహనాలు సైతం ఆ రోడ్డు మార్గాన

02

## భానుడ... భగ..భగ..

- పరకాల మేడారం భక్తులకు కనీస సౌకర్యాలు కరువు
- భక్తులకు నీడ సౌకర్యం కల్పించని పరకాల డిపో...



**పరకాల ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్) :** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన కుంభమేళా మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులకు పరకాల లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేడారం కుంభమేళాకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ అధికారులు అప్రమత్తంగా ఉండి భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ పరకాలలో భానుడు భగభగ మండుతూ ఉంటే మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల దర్శనం కోసం వెళ్లే భక్తులు బస్సు టికెట్ల కోసం మండుటెండలో క్యూ లైన్ లో భక్తులు నిలబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరకాల పట్టణ కేంద్రంలోని పశువుల సంతలో

02

## గిరిజనుల కల నెరవేరేనా...

- అజ్మీర్ తండా రోడ్డుకు మోక్షం ఎప్పుడు..?
- ఏండ్లుగా ఎదురు చూస్తున్న గిరిజనులు..
- శంకుస్థాపన చేసి 17 నెలలు..
- నేటికీ మొదలుకాని పనులు...
- స్వయంగా ఎమ్మెల్యేనే చొరవ చూపాలని నాయకులకు హితవు..
- రోడ్డు నిర్మాణం జరపాలంటూ గిరిజనుల వేడుకోలు...



2లో

**కోదాడ (అనంతగిరి), ఫిబ్రవరి 20(నినాదం న్యూస్):** ఖానాపురం నుండి అజ్మీర తండ వరకు బీటీ రోడ్డు నిర్మాణం గిరిజనుల చిరకాల కల.. ఏండ్లుగా ఇబ్బందులు పడుతున్నాం.. మా సమస్యను పరిష్కరించాలంటూ అనేకసార్లు అనేక ప్రభుత్వాలు, అధికారులుచుట్టూ, తిరిగారు. ఎవరూ పట్టించుకోలే. బిఆర్ఎస్ ప్రభుత్వం రెండవ దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్డు నిర్మాణానికి ముహూర్తం ఖరారైంది. గత ఏడాది జూన్ 23 వ తారీఖున రోడ్డు నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యే స్వయంగా శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసి 17 నెలలు గడుస్తున్నా నేటికీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు..

## ఆ బావుల్లో పడి చస్తేనే స్పందిస్తాం !



ప్రయాణం చేస్తాయి. అలాంటి మార్గంలో ఆ రెండు బావులకు ఎలాంటి రక్షణ గోడలు లేవు కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు కూడా లేకపోవడం ఇది రోడ్డు భవనాల అధికారుల నిర్లక్ష్యమే అని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రమాదం జరగకముందే ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి ఆ బావుల దగ్గర రక్షణ గోడలు నిర్మించాలని గత ప్రభుత్వం ఇలాంటివి పట్టించుకోకపోయినా ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో మాట్లాడి ప్రమాద బావులను పరిశీలించి ప్రమాదాలు జరగకముందే ప్రాణాలు కాపాడడానికి అక్కడరక్షణగోడలను నిర్మించాలనిఅది ప్రయాణికులకుప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఇది ప్రభుత్వం బాధ్యతగా భావించిరక్షణగోడల పనులు మొదలు పెట్టి ప్రజల ప్రయాణికుల ప్రాణాలు కాపాడాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

## భానుడ...భగ..భగ..



ఏర్పాటు చేసిన బస్ స్టాప్ వద్ద భక్తులకు సరిపడా టెంట్లు వేయక మండుటెండలో భక్తులు నిలబడడం వల్ల భక్తులు నిరుత్సాహ పడుతున్నారు. నీడకు తల దాచుకోవడానికి డివైడర్ లపై ఉన్న చెట్ల కింద భక్తులు కూర్చుని సేద తీర్చుకుంటున్నారు. జాతర మొదటి రోజే భక్తులకు ఇలా ఇబ్బందులు ఎదురైతే ఇంకా మూడు రోజులు మేడారం వెళ్లే భక్తులకు ఇంకా ఎన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తాయో అంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ... పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచందర్ ను వివరణ కోరగా... ఎండలు విపరీతంగా కొడుతున్నాయి కావున భక్తుల కొరకు సాయంత్రం వరకు టెంట్లు వేసి నీడ సౌకర్యం ఏర్పాటు చేస్తామని భక్తులకు ఎలాంటి ఆసౌకర్యాలు లేకుండా చూసుకుంటామని తెలియజేశారు. .



## నేడు మునగాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం



**మునగాల,ఫిబ్రవరి21( నినాదం న్యూస్):** మునగాల మండల కేంద్రంలో విద్యుత్ సబ్ స్టేషన్ లో స్వల్ప మరమ్మతుల కారణంగా గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మునగాల ఏ ఈ వికాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

# గిరిజనుల కల నెరవేరేనా...

- అజ్మీర్ తండా రోడ్డుకు మోక్షం ఎప్పుడు..?
- ఏండ్లుగా ఎదురు చూస్తున్న గిరిజనులు..
- శంకుస్థాపన చేసి 17 నెలలు..
- నేటికీ మొదలుకాని పనులు...
- స్వయంగా ఎమ్మెల్యేనే చొరవ చూపాలని నాయకులకు హితవు..
- రోడ్డు నిర్మాణం జరపాలంటూ గిరిజనుల వేడుకోలు...



**కోదాడ (అనంతగిరి), ఫిబ్రవరి 20(నినాదం న్యూస్):** ఖానాపురం నుండి అజ్మీర తండ వరకు బీటీ రోడ్డు నిర్మాణం గిరిజనుల చిరకాల కల.. ఏండ్లుగా ఇబ్బందులు పడుతున్నాం.. మా సమస్యను పరిష్కరించాలంటూ అనేకసార్లు అనేక ప్రభుత్వాలు , అధికారులుచుట్టూ, తిరిగారు. ఎవరూ పట్టించుకోలే. బిఆర్ఎస్ ప్రభుత్వం రెండవ దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్డు నిర్మాణానికి ముహూర్తం ఖరారైంది. గత ఏడాది జూన్ 23 వ తారీఖున రోడ్డు నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యే స్వయంగా శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసి 17 నెలలు గడుస్తున్నా నేటికీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు...రోడ్డు నిర్మాణానికి 74 లక్షల మేర నిధులు కూడా మంజూరు అయి ఉన్నాయి. అయినప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గత ప్రభుత్వంలో ప్రారంభం కానీ పనుల యొక్క నిధులను తాత్కాలికంగా నిలిపివేసింది.

### నరకం చూస్తున్న గిరిజనులు...

అజ్మీర్ తండా అనంతగిరి మండలం ఖానాపురం ఆవాస గ్రామం లో ఉంది. సుమారు 500 కు పైగా జనాభా ఉన్న తండా. ఖానాపురం నుండి వరకు సుమారు రెండు కిలోమీటర్ల వరకు ఉన్న రహదారి అంతా గుంతలు గుంతలుగా ఉండి ప్రయాణికులకు నరకం చూపిస్తుంది. ఈ రహదారి గుండా గిరిజనులు నిత్యం కోదాడ పట్టణానికి వివిధ పనుల నిమిత్తం, విద్యార్థులు చదువుకై వెళుతూ ఉంటారు. వర్షాకాలం వస్తే మాత్రం రహదారి మొత్తం బురదతో నిండి ఉంటుంది. ఆ సమయంలో ఈ తండాకు వెళ్లేందుకు సాధ్యపడదు. ఈ రహదారి గుండా ఒక పెద్ద వాహనం వస్తే మరో వాహనం వెళ్లేందుకు అవకాశం ఉండదు. వేసవికాలంలో వచ్చే గాలి దుమ్ముల సమయంలో ఒక్కోసారి విద్యుత్ కి తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని. ఆ సమయంలో అధికారులకు ఎవరికి చెప్పిన పట్టించుకోరని గిరిజనుల వాపోతున్నారు. కోదాడ పట్టణానికి వెళ్లిన విద్యార్థులు సాయంత్రం సమయంలో ఇంటికి వచ్చే క్రమంలో ఖానాపురం వరకే ఆటోలో వస్తాయి. అక్కడి నుండి కాలిన డకన వారు తండాకు చేరుకోవాల్సి ఉంటుంది. విద్యార్థులకు స్టడీ అవర్స్ వల్ల ఒకోసారి సమయం ఎక్కువగా పడుతుంది. ఆ క్రమంలో ఈ రహదారి ఏటువంటి వెలుతురు లేకపోవడంతో గుంతలు గుంతలు గా ఉండటంతో ప్రమాదాలు




సంభవిస్తున్నాయని తండావాసులు వాపోతన్నారు. రోడ్నిడు ర్మాణం జరిగితే కోదాడ పట్టణానికి వెళ్లేందుకు వారికి మార్గం సులభం అవుతుంది. రవాణాకు సంబంధించి కూడా వారికి ఖర్చు తగ్గుతుంది. వర్షాకాల సమయంలో కూడా రాకపోకలు నిరంతరం కొనసాగుతాయి.

### 18 మంది రైతులను ఒప్పించిన నాయకులు..

అజ్మీర్ తండా రోడ్డు నిర్మాణానికి కొంతమేర భూములను కోల్పోవాల్సి వస్తుంది. ఈ రహదారి వేసే క్రమంలో పక్కన పంట పొలాల్లో ఉండడంతో 22 మంది రైతులుమొదట్లో వ్యతిరేకించారు. ఈ క్రమంలోనే గతంలో నాయకులు చొరవ చూపి స్థానికంగా ఉన్న రైతులతో మాట్లాడి రోడ్డు వేయడం వల్ల కలిగే ప్రయోజనాలు దృష్టికి తీసుకువెళ్లారు.. పలుమార్లు చర్చల అనంతరం ఎట్టకేలకు 18 మంది రైతులను రోడ్డు నిర్మాణానికి అనుకూలంగా ఒప్పించారు. మిగిలిన నలుగురు రైతుల కొంతమేర అభ్యంతరం చెపుతు ఉండటం వలన రోడ్డు నిర్మాణం ఆగుతుందా లేక ఇతర కారణాలు ఏవైనా అనేది తెలియదు... అజ్మీర్ తండాకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అంతర్గత సిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవానికి గత నెలలో వచ్చిన సందర్భంలో రోడ్డు నిర్మాణం విషయం ఆమె దృష్టికి తీసుకు వెళ్లారు. తండావాసులు ఇబ్బందుల దృష్ట్యా, స్పందించిన ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి... అక్కడే ఉన్న నాయకులకి, అధికారులకు త్వరితగతన ఎట్టి పరిస్థితిలో సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే స్వయంగా చెప్పినప్పటికీ ఇంతవరకు ఆ రోడ్డు నిర్మాణంపై అధికారులు నాయకులు దృష్టి పెట్టలేదు. దీంతో మా రోడ్డు నిర్మాణం కలగానే ఉంటుందేమోనని గిరిజనులు ఆందోళన చెందుతున్నారు.

### నిత్యం నరకం చూస్తున్నాం...

**కాంతారావు ,అజ్మీర తండా వాసి..**



నేను వికలాంగుడిని. పనిమీద నిత్యం కోదాడ వెళ్లాల్సిన పరిస్థితి. నా వద్ద ఉన్న ట్రై సైకిల్ తో వెళ్లే క్రమంలో రోడ్డు గుంతలు గుంతలు గా ఉండడంతో వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్న. సుమారు రెండు కిలోమీటర్ల వరకు ఖానాపురం వరకు గుంతలలోనే వెళ్లాల్సి వస్తుంది. బడులకు వెళ్లి వచ్చే పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. నేడు మా తండాకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వస్తుంది. మా రోడ్డు పరిస్థితి చూసి ఎమ్మెల్యే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలి.

### ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతున్నాం...

**పంచాయతీ రాజ్ ఏఈ,హర్ష..**



గత ప్రభుత్వంలో రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం కావాల్సి ఉంది. రోడ్డు నిర్మాణక పనులకు సంబంధించి నిధులు కూడా మంజూరయ్యాయి. కానీ రైతుల నుండి తీవ్రమైన వ్యతిరేకత రావడంతో పనులు నిలిచిపోయాయి. దీంతో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం గత ప్రభుత్వంలో ప్రారంభం కానీ పనుల ప్రతిపాదలను తాత్కాలికంగా నిలిపివేసింది. నూతన ప్రభుత్వంలో రోడ్డు నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తప్పనిసరిగా నిర్మాణ పనులు చేపడతాం. రోడ్డు నిర్మాణానికి సంబంధించి రైతులకు కూడా అధికారులకు సహకరించాలి.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏఎంసీ డైరెక్టర్ హరీష్ నాయక్

**కేసముద్రం, ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్)** కేసముద్రం మండలం ఆర్యవైశ్య భవన్ లో అంగలూరి వాణిశ్రీ–మురళి కూతురు శ్రావిక మహేష్‌ల వివాహంలో నూతన వధూవరులను ఆశీర్వదించారు .మార్కెట్ డైరెక్టర్ బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు జాటోత్ హరీష్ నాయక్,లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్ ఆశీర్వదించారు. కార్యక్రమంలో గొట్టం సుభాష్,గొట్టం లక్ష్మీనారాయణ, లెంకలపల్లి నాగన్న, వంశీ తదితరులు పాల్గొన్నారు



# అంగరంగ వైభవంగా ప్రారంభమైన సమ్మక్క సారక్క జాతర

## జోగిని శ్యామల ఆధ్వర్యంలో బోనం ఊరేగింపు మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి





**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్ ):** అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని సమ్మక్క సారక్క జాతర మహోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జోగిని శ్యామల నేతృత్వంలో బోనం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,



భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ సమ్మక్క సారక్క జాతర సందర్భంగా ప్రతిసారి బోనం ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ ఆధ్వర్యంలో జాతర కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.

## మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21 ( నినాదం న్యూస్):**రానున్న మహా శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని పిల్లలమర్రి దేవాలయ కమిటీ చైర్మన్ కోట్ల సైదులు గౌడ్ అన్నారు.పిల్లలమర్రి శివాలయం చైర్మన్ గా తనకు అవకాశం కల్పించిన పిసిసి ఉపాధ్యక్షుడు సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగ కుంట అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

## కుక్క కాటుతో ముగ్గురికి గాయాలు





**కేసముద్రం ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్):** కేసముద్రం మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో ఈరోజు ఉదయం 8:30 గంటలకు కందుకూరి ఉప్పలయ్య గోపాలమిత్రకు పశువులకు కృత్రిమ గర్భధారణ కొరకు బైక్ పై వెళుతుండగా వెనుక నుండి వచ్చి కరవడం జరిగింది. అదేవిధంగా మారేడు రిషి ఏడు సంవత్సరాలు తీవ్ర గాయాలు, మరియు వంగ వేదాంష్ను ఆరు సంవత్సరాలు కారువడం జరిగింది

## చేతి పంపు మరమ్మతు...



**రామగిరి ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్):** రామగిరి మండలం బేగంపేటలోని 11వార్డు ఆదర్శనగర్లో చేతి బోరు చెడిపోగ ప్రజలు ఇబ్బందులు పడుతుండగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాజా మాజీ వార్డ్ మెంబర్ మాదాసు శ్రీనివాస్ గమనించి బుధవారం మరమ్మత్తు చేయించి ప్రజలకు వినియోగంలోకి తెచ్చారు. ఈ కార్య క్రమంలో గ్రామ కార్యదర్శి అల్లి రాంమోహన్,కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ వార్డు మెంబర్ మాధాసి శ్రీనివాస్ , నాంపెల్లి చంద్రయ్య, పందిల్ల నారాయణ ,తోటపెల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన తహసిల్దార్..



**పరకాల ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్) :** 163 వ జాతీయ రహదారిపై మేడారం సమ్మక్క సారలమ్మ కుంభమేళం జాతర నేపథ్యంలో శ్రీ రామ్ ఫౌండేషన్, హనుమకొండ వారి ఆధ్వర్యంలో 163 వ జాతీయ రహదారి దామెర మండల పరిధిలో చలి వేంద్రం ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహశీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఎస్సై అశోక్ కుమార్ , ఫౌండేషన్ చైర్మన్ గురీజాల శ్రీరాం రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరకు వెళ్ళే భక్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సభ్యులు వేల్పుల రాజ్ కుమార్, ఏకలదేవి రమేష్, కన్నె కొమురయ్య, ఎడ్ల డేవిడ్, దామెర శాంతి రాజ్, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏంఆర్ పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



**కరీంనగర్, ఫిబ్రవరి 21(నినాదం న్యూస్):** బుధవారం రోజున తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఏంఆర్ పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులూ బోయిని కొమురయ్య మాట్లాడుతూ, ఏంఆర్ పిఎస్ బలోపేతానికి భవిష్యత్ లో అందరు కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మండల అడహాక్ కమిటీనిని యమించుకున్నారు.కన్వీనర్ ఖమ్మం కృష్ణ కో–కన్వీనర్ అలువాల చంద్రయ్య, అలువాల శంకర్ డైరెక్టర్:కవ్వంపల్లి రవి, బోయిని కొమురయ్య, మీసాల అంజయ్య, ఎల్కపెల్లి సంపత్, కనకం రాములు, సముద్రాల లక్ష్మణ్, బోయిని కృష్ణ బాబు, రాచపల్లి ప్రసాద్, కన్నం నర్సయ్య, మాతంగి శంకర్, మాతంగి రాజయ్యలను ఎన్నుకున్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ



**కరీంనగర్,ఫిబ్రవరి21 (నినాదంన్యూస్ ):** కరీంనగర్ డ్యూప్యూటీ అగ్రికల్చర్ ఆఫీసర్, బి శ్రీనివాస్ తిమ్మాపూర్ మండలం లోని ఎరువులు దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల దుకాణ యజమానులు స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డుస క్రమంగా నిర్వహించాలని ,ఈపాస్ మెషిన్ లో మాత్రమే ఎరువులను అమ్మాలని హెచ్చరించినారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి

### వేడుకలకు హాజరు కావాలని పోస్టర్ ఆవిష్కరణ



**మహేశ్వరం, ఫిబ్రవరి 21 ( నినాదం న్యూస్)** బంజారా జాతిలో భగవత్, స్వరూపునిగా, అవతర పురుషునిగా, సామాజిక క్రాంతి వీరుడుగా, సేవాలాల్ మహారాజ్ బంజారా పూజలందుకుంటున్నారని, మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలని సేవాలాల్ కమిటీ నాయకులు పిలుపు నిచ్చారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ కర్మన్ ఘాట్ క్రాంతి క్లబ్ గ్రౌండ్ పరిధిలోని ఈనెల 25న అంగరంగ వైభవంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించాలని నాయకులు పెద్దలు ఉత్సవ కమిటీతో కలిసి సేవాలాల్ మహారాజ్ పోస్టర్ ను ఆవిష్కరించారు. బుధవారం ఈ సందర్భంగా నాయకులు కమిటీ సభ్యులు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు నియోజకవర్గంలో భక్తులు పెద్దలు తరలిరావాలని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్ నాయక్, రాము, రవి రాథోడ్, బాబు నాయక్, అఖిల్ రాథోడ్, ప్రభాస్ విజయ్, గోపి సింగ్ నాయక్, బాలాజీ రాథోడ్, రామ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## గంట దంపతులకు పాత్రికేయుల సన్మానం



**రామగిరి ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్):** రామగిరి మండలంలోని కల్వచర్ల మాజీ సర్పంచ్ గంట పద్మ, ఉమ్మడి కమాన్పూర్ మాజీ జెడ్పి టిసి వెంకట రమణారెడ్డి దంపతులను రామగిరి పాత్రికేయ బృందం బుధవారం సన్మానించారు.విజయవంతంగా సర్పంచ్గా విశేష మైన సేవలు అందించడంపట్ల గంట దంపతులను ప్రెస్క్లబ్ సభ్యులు జ్యోతుల ప్రవీణ్ కుమార్,చింతం కిరణ్,చిలుక సురేష్,పోలు మధుకర్, సూత్రం శ్రీధర్లు శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## వనదేవతల సేవలో అల్లం బాలకిషోర్ రెడ్డి



**పరకాల ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్) :** ఆత్మకూరు మండలం అగ్రం పహాడ్ సమ్మక్క సారలమ్మ వనదేవతల ను దర్శించుకునేందుకు వచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి కి పరకాల అసెంబ్లీ యూత్ కన్వీనర్ మాదాసి శ్రీధర్, జాతర చైర్మన్ శీలం రమేష్, సీఐ రవిరాజ్, ఎండోమెంట్ అధికారులు ఘన స్వాగతం పలికారు. మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లను అల్లం బాలకిషోర్ రెడ్డి పరిశీలించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు జాతర డైరెక్టర్లతో కలిసి ప్రత్యేక పూజలను సమ్మక్క సారలమ్మలకు నిర్వహించి వనదేవతల ఆశీస్సులు పొందారు.సొంతడబ్బులతో జాతరలో క్యూలైన్లు, డిజిటల్ టీవీలను ఏర్పాటు చేసిన అల్లం బాలకిషోర్ రెడ్డిని పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, పరకాల సీఐ రవిరాజులు ఘనంగా షాలువుతో సత్కరించి పూల గుచ్చాన్ని అందించారు. అల్లం బాలకిషోర్ రెడ్డి మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక చొరవతో జాతర అభివృద్ధి వేగవంతంగా జరిగిందని మునుపే ఎన్నడు లేని విధంగా భక్తులు ఎక్కువ మొత్తంలో వస్తున్నారని అన్నారు. ఇకముందు కూడా సమ్మక్క సారమ్మలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గీసుకొండ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్, జాతర డైరెక్టర్లు తోట కూమం స్వామి, అగ్రంపహాడ్ సర్పంచ్ మాదాసి అన్నపూర్ణ రాజు,మండల నాయకులు కొమ్ము శ్రీకాంత్,మడిపెల్లి రాజు,మెకానిక్ రాజు, సాయిలి ప్రభాకర్,కేపీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని, మతసామరస్యాన్ని కాపాడాలని ఎంసిపీఐయు బైక్ ర్యాలీ

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 21:- (నినాదం న్యూస్):**

ఎంసీపీఐయు - ఆర్ఎంపిఐ కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ జాతీయ కమిటీ పిలుపు మేరకు ఎంసీపీఐయు నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ రౌండు నుండి హనుమాన్ పేట ఫ్లైఓవర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయు కేంద్ర కమిటీ సభ్యులువస్కుల మట్టయ్య మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. మత సామ్రాస్యాన్ని కాపాడాలని రాజ్యాంగాన్ని కాపాడాలన్నారు దేశంలో రోజురోజుకు స్వతంత్రం కోసం పరాయి పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన భారత జాతి ఈరోజు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం భారతజాతి ప్రమాదంలో పడకుండా వామపక్ష శక్తులు లౌకిక శక్తులు పోరాడే పరిస్థితి వచ్చిందన్నారు. లోక్ సభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న కొద్దీ కేంద్ర ప్రభుత్వం తప్పుడు ఆలోచనలను ప్రజలపై రుద్ది ప్రజలలో ఐకమత్యం లేకుండా చేస్తుందన్నారు కార్పొరేట్ల ప్రయోజనం కోసం ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ మతసామ్రాస్యానికి ప్రమాదాన్ని తీసుకొచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు రైతులకు పండించిన పంటకు చట్టం చేయకుండా కార్మికులు ఎన్నో సంవత్సరాలు 8 గంటల పని దినాన్ని రద్దు చేస్తూ 12 గంటల పని దినాన్ని తీసుకొస్తుందన్నారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కార్మికుల శ్రమ దోచుకొని తక్కువ జీతాలు ఇస్తున్నారని అన్నారు భారతదేశ ప్రజలు ఆనాడు దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను లెక్కచేయకుండా బ్రిటిష్ పాలకులను గడగడ లాడించి తరిమికొట్టిన చరిత్ర భారత జాతికి ఉందన్నారు. మతోన్మాదులు మతాన్ని ముందు పెట్టుకొని ప్రజలని విడదీసి పాలించు అదే విధంగా కేంద్ర పాలకులు ప్రయత్నాలు చేస్తున్నారు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని కాపాడే లౌకిక శక్తులను గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంసీపీఐయు నల్లగొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశీ నాయకులు మోహన్ నాయక్ కిరణ్ భరత్ ఆశీర్వాదం వీరన్న జ్యోతి లింగమ్మ, సాలమ్మ, శీను, పవన్, ప్రశాంత్, సతీష్, హరీష్, మహేందర్, కిరణ్, శంకర్, సుజేందర్ పాల్గొన్నారు

# మహా వైభవంగా మాతృభాష దినోత్సవం





**కేసముద్రం ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్):**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నర్సింహులగూడెం గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా మొదట మన తెలుగు భాష వర్ణమాలను 3 రంగులతో జెండా ఆకారంలో పూల రిక్కలతో తయారు చేసిన పిదప , మాతృ భాష పై ప్లకార్డులు ( మాతృ భాషను రక్షిద్దాం. దేశ భాషలందు తెలుగు లెస్స, భవిష్యత్ తరాలకు అందిద్దాం, భాషను కాలుష్యం చేయకండి, భాషను శుద్ధి చేయండి,మన తెలుగు ప్రపంచ వెలుగు)ప్రదర్శిస్తూ ఆ సరస్వతి అమ్మవారికి పూలమాల సమర్పించిన తర్వాత మన భాష రోజు రోజుకి ఎలా మార్పులు చెందుతుందో వివరిస్తూ అలాగే మాతృభాష యొక్క ప్రాముఖ్యతను ప్రధానోపాధ్యాయులు కొడిపాక రమేష్ విద్యార్థులకు వివరించారు. సహ ఉపాధ్యాయుడు పెరుమా0డ్ల ప్రభాకర్ తెలుగు పుస్తకాల లోనీ భాషను ఎంతో స్పష్టంగా వున్నదని దానిని మనం చక్కగా నేర్చుకుంటే భాష మీద పట్టు వస్తుందని అలాగే భాష వినడం, మాట్లాడం ద్వారా త్వరగా నేర్చుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవ వేడుకలు

**కేసముద్రం ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్):**



అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం ను పురస్కరించుకొని కేసముద్రం హైస్కూల్ లో వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. వ్యాసరచన, ఉపన్యాసం, పాటలు, తెలుగు పద్యాలు, సామెతలు మరియు తెలుగు భాషాంశాల మీద క్విజ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి రాజు మాట్లాడుతూ తల్లి పాలలాగా స్వచ్ఛమైనది తెలుగు భాష అని అలాంటి భాష లో ప్రతి ఒక్కరు కూడా సంభాషించాలన్నారు. పరభాష మీద వ్యామోహం ఉన్నప్పటికీ తెలుగు బాషను మర్చిపోకూడదు అన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగు ఉపాధ్యాయులు ఆగుర్తి సురేష్, లక్ష్మికుమారి, సత్యనారాయణ మరియు ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సింహారెడ్డి, కృష్ణవేణి, మధు, యాదగిరి, మదన్మోహన్, సదయ్య, చందర్, భద్రాసింగ్, శ్రీవిద్య, జుబెర్ అలీ, రమ పాల్గొన్నారు.

# మండలంలోని గ్రామాలలో వచ్చే వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చూడాలి

**-మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరి శర్మ**



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 21(నినాదం న్యూస్):** మిర్యాలగూడ మండలం లోని గ్రామాలలో వచ్చే వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చూడాలని మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరి శర్మ కోరారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశం హాలులో గ్రామ పంచాయితీ కార్యదర్శుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సరీలలోఉపయోగకరమైన మొక్కలను పెంచాలన్నారు.మొక్కలకు ప్రతి రోజు నీరు అందేవిధముగా చూడాలని చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటాలన్నారు. ప్రతి నర్సరీ లకు వచర్లను పెట్టి మొక్కలను సంరక్షించవలసినదిగా సూచించారు. ప్రతి రోజు పారిశుధ్య పనులను చేయించి డిఎస్ఆర్ చేసి వాటి యొక్క ఫోటోలను అప్లోడ్ చేయాలన్నారు. నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ ని ఉపయోగించాలన్నారు.పారిశుధ్య నిర్వహణ ప్రతి రోజు సరిగ్గా నిర్వహించాలన్నారు. జనన మరణాల రిజిస్టర్ లను తప్పకుండ రాయాలన్నారు. సమావేశంలో ఎంపిఓ వీరారెడ్డి, ఎస్ఎ భరద్వాజ్, ఈ పంచాయితీ సిబ్బంది. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతర జరిగే ప్రధాన రహదారులపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

**-ఉద్యమ నాయకుడు కొమురయ్య**



**పరకాల ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్) :** మేడారం కుంభమేళాకు వెళ్లే ప్రధాన రహదారి అయిన ఆత్మకూరు మండల కేంద్రంలో మరియు ఆత్మకూరు మండలంలో జరిగే మినీ సమ్మక్క సారలమ్మ జాతర రహదారులకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తెలంగాణ ఉద్యమ నాయకులు కొమురయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆత్మకూరు మండలం మీదికి వెళ్లి మేడారం కు వెళ్లే మెయిన్ రోడ్డు మీద యాక్సిడెంట్లు ప్రమాదాలకు ప్రజలు గురై ప్రాణాలు పోతున్నాయి, ప్రమాదాలు జరగక ముందుకే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు కొరకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కి మరియు ఆర్టీసీ అధికారులకు పోలీస్ అధికారులకు వినతి పత్రం అందజేయడం జరిగింది అని తెలిపారు. . ఈ కార్యక్రమంలో దుర్గుణాల రాజు మనోహర్రావు మిర్యాల కుమారస్వామి పెరుమళ్ళ శ్రీనివాస్ రాజు రాజేశ్వరరావు నత్తి వెంకట్ ప్రభాకర్ రెడ్డి రమేష్ రవి తదితరులు పాల్గొన్నారు...

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**కేసముద్రం, ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్):**

కేసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ , చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేద నిరుపేద మహిళలకు ప్రజలకు అండగా ఉంటుందన్నారు.కసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, పీసీసీ సభ్యులు దస్రు నాయక్, మాజీ జెడ్పీటీసీ బండారు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, ఎంపీటీసీ బాలు నయక్, మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, చిట్ల సంపత్ ,బదవత్ సుమన్, ఎండీ నవాజ్, ఎండీ ఆయుబ్ ఖాన్ ,కమాల్, తౌర్య తండా మాజీ సర్పంచ్ శ్రీనివాస్, కనుకుల రాంబాబు, ఎలేందర్, పోలేపల్లి వెంకట్ రెడ్డి, నుకాల



వెంకన్న, నేరేటి కొమరయ్య, శ్రీనివాస్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# అక్షర చిట్ ఫండ్ చైర్మన్‌తో సహా మరో ఐదుగురు డైరెక్టర్లపై కేసు

**కరీంనగర్, ఫిబ్రవరి నినాదం న్యూస్ ):** ఖాతాదారులకు సకాలంలో డబ్బు చెల్లించకుండా మోసగించినందుకు అట్టి సొమ్మును సొంత ఆస్తులు కూడా పెట్టుటకు ఉపయోగించినందుకు గాను అక్షర చిట్ ఫండ్ చైర్మన్ తో సహ మరో ఐదుగురు డైరెక్టర్లపై కేసు నమోదు.ప్రజలను మోసగించి సంపాదించిన సొమ్ముతో కూడబెట్టిన సొంత ఆస్తులను జప్తు చేయుటకు గాను తెలంగాణ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 1999 సెక్షన్ 3, 4 ప్రకారం చర్యలు చేపట్టిన పోలీసులు .కరీంనగర్లోని సీతారాంపూర్ కు చెందిన శ్రీరామ్ వెంకట్ రెడ్డి విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి అక్షర ఏడు లక్షల రూపాయల చిట్టీ వేయగా, చిట్టీ యొక్క గడువు ముగిసినప్పటికీ 7 లక్షల రూపాయల మొత్తాన్ని ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసినందుకు గాను బాధితుడు మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు తెలంగాణ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 1999. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగించామన్నారు. విచారణలో అనేక అనేక విషయాలు, ప్రజలను మోసం చేసిన విధానం వెలుగులోకి వచ్చిందన్నారు.హనుమకొండలోని సుబేదారి, వడ్డేపల్లి ఎక్స్ రోడ్ ఎస్బిహెచ్ కాలనీకి చెందిన పేరాల శ్రీనివాసరావు తండ్రి భీమ్ రావు అనే వ్యక్తి తిరుపతి రెడ్డి అనే వ్యక్తితో కలిసి సంవత్సరంలో హనుమకొండ పట్టణంలో చిట్ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థను ఏర్పాటు చేశారు అన్నారు. తదుపరి తిరుపతిరెడ్డి ఇట్టి సంస్థ నుండి వైదొలగగా శ్రీనివాసరావు భార్య అయిన పేరాల



శ్రీవిద్య సూర్యుని కొండలరావు,పుప్పల రాజేందర్,అలువల వరప్రసాద్,గోనె రమేష్ లు అయిదుగురు డైరెక్టర్లుగా కొనసాగుతున్నారన్నారు. ఇదిలా ఉండగా సంస్థను విస్తరించుటకు ప్రజంట్లను మేనేజర్లను నియమిస్తూ జిల్లాలైన కరీంనగర్, జగిత్యాల, నిజామాబాద్ ,బోధన్,ఆదిలాబాద్, పెద్దపల్లి,గోదావరిఖని,మంచిర్యాల, హైదరాబాద్,ఖమ్మం,నల్గొండ మరియు ఇతర పట్టణాలలో 54 బ్రాంచీల వరకు ఏర్పాటు చేశామన్నారు. వీరి అక్షర ప్రైవేట్ చిట్ ఫండ్ నందు ప్రజలు సులువుగా నమ్మి చిట్టీలు వేయుటకు అనేకమంది ఏజెంట్లను నియమించుకున్నామన్నారు. ప్రజల వద్ద నుండి చిట్ఫండ్ రూపంలో వసూలు చేసిన డబ్బు మొత్తాన్ని తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు పొందాలని దురుద్దేశంతో పలుచోట్ల భూములను కొనుగోలు చేస్తూ వచ్చామన్నారు. గడువు ముగిసిన కస్టమర్లకు డబ్బు చెల్లించకుండా వారిని నమ్మించుటకు గాను వారు డిపాజిట్ చేసిన డబ్బు మొత్తానికి డిపాజిట్ బాండ్ల రూపంలో ఇస్తూ కాలయాపన చేస్తూ వచ్చామన్నారు. ఇట్టి బాండ్లు ఖాతాదారులకు ఇచ్చుట కొరకు అక్షర టౌన్షిప్ ప్రైవేట్ లిమిటెడ్ అక్షర టౌన్షిప్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలను నెలకొల్పామన్నారు. ఈ విధంగా ఇచ్చినటువంటి బాండ్ల గడువు ముగిసినప్పటికీ కూడా వాటిని తిరిగి రెన్యువల్ చేస్తూ ఖాతాదారులకు అందిస్తున్నామన్నారు. ఈ విధంగా ఏర్పాటు చేసిన సంస్థల్లో కరీంనగర్లో టవర్ సర్కిల్, మంకమ్మతోట, కోతిరాంపూర్, రేకుర్తి నాలుగు బ్రాంచీలను ఏర్పాటుచేసి వాటిలో 800 కస్టమర్లను సభ్యులుగా చేర్చుకోగలిగామన్నారు. అక్షర చిట్ఫండ్ సంస్థ నందు 25 లేదా 50 మందిని ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి వారి వద్ద నుండి ప్రతినెలా చిట్ ఫండ్ డబ్బులు వసూలు చేస్తూ ప్రతి నెల చిట్ఫండ్ ఆక్షన్ చేస్తూ, డివిడెంట్ మొత్తాన్ని వారికి సమానంగా భాగాలుగా పంచుతూ, వచ్చిన మొత్తాన్ని సొంత ఆస్తులు కూడపెట్టుటకు ఉపయోగించామన్నారు. గడువు తేదీ ముగిసిన కొంతమంది కస్టమర్లకు డబ్బు మొత్తాన్ని ఇవ్వకుండా వారికి అధిక వడ్డీ అందిస్తామని దానికిగాను ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేని బాండ్లరూపంలో ఖాతాదారులకు ఇస్తూ మోసగిస్తూ వచ్చామన్నారు. కస్టమర్లు డిపాజిట్ చేసిన డబ్బుతో కరీంనగర్ లోని వెదిర, వెలిచాల లో 50 ఎకరాలు వ్యవసాయ భూమి, గాడిపల్లి గ్రామంలో వ్యవసాయ భూములు నగునూరు శివారులో దుర్గామాత ఆలయ సమీపంలో కొంతమంది రైతుల వద్ద నుండి భూములు సేకరించామని విచారణలో తేలింది అన్నారు. సీతారాంపూర్ చెందిన శ్రీరామ్ వెంకట్ రెడ్డి అక్షర చిట్ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ నందు ఏడు లక్షల రూపాయల చిట్టి వేద తేదీ ముగిసినప్పటికీని అతని ఏడు లక్షల రూపాయలు తిరిగి ఇవ్వకపోగా పై విధంగా మోసగిస్తూ కాలయాపన చేస్తూ అనేక ఇబ్బందులకు గురిచేరని విచారణలో తేలింది. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పై ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయడమేగాక వారిలో ముగ్గురైన హనుమకొండ కు చెందిన అక్షర చిట్ ఫండ్ చైర్మన్ చీరాల శ్రీనివాసరావు తండ్రి భీమ్రావు వయసు 49 సంవత్సరాలు, హనుమకొండ లోని గోపాల్పూర్ కు చెందిన సూరినేని కొండలరావు తండ్రి రాజేశ్వరరావు, వయసు45 సంవత్సరాలు, హనుమకొండ లోని కాజీపేట కు చెందిన పుప్పల రాజేందర్ వయసు 47 సంవత్సరాలు లను బుధవారంనాడు అరెస్ట్ చేసి గౌరవ సెకండ్ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు నందు హాజరు పరచగా కేసు పూర్వపరాలు పరిశీలించిన గౌరవ మెజిస్ట్రేట్ నిందితులను 14 రోజుల రిమాండ్ విధించగా, వారిని కరీంనగర్ జైలుకు తరలించారు.గతంలో కూడా వీరిపై పలు పోలీస్ స్టేషన్లయందు నందు అనేక కేసులు నమోదు కాబడి ఉన్నాయన్నారు. కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ మరియు హనుమకొండలోని సుబేదారి పోలీస్ స్టేషన్ నందు నందు కేసులు నమోదు కాబడి ఉన్నాయని విచారణలో తేలింది.

# అభివృద్ధి చేసిన వారిపై ఆరోపణలా

## -అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం

## -నడికుడ బిఆర్ఎస్ నాయకులు



**పరకాల ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్) :** నడి కూడ గ్రామాన్ని మండల కేంద్రంగా తీర్చిదిద్ది నడి కూడ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రత్యేక పట్టుదలతో పది సంవత్సరాలలో చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేని బురదజల్లే కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని నడికుడ బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నారగాని శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం ఎక్కడ చూసినా మట్టిరోడ్లతో ఉన్న నడి కూడ గ్రామం ఏ కాలనీ కి వెళ్లిన సిసి రోడ్లు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అదే కాకుండా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు బురదజల్లుతూ పబ్బం గడుపుతున్నారని వారి మాటలను బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని వారు అన్నారు నడి కూడ మండల కేంద్రం ఏర్పడిన నాటి నుండి పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ప్రత్యేక చొరవతో కోట్ల రూపాయలు తీసుకువచ్చి సర్పంచ్ రవీందర్ రావు ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. అభివృద్ధిలో ఉత్తమ గ్రామపంచాయతీగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న గ్రామం నడికుడ గ్రామం అని అన్నారు. ఇప్పుడు మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గత పది ఏళ్ల వెనక కాంగ్రెస్ ప్రభుత్వం నడి కూడ గ్రామంలో ఏం పనులు చేశారో బహిరంగంగా చూపించాలని చేతగాని మాటలతో అభివృద్ధి చేసిన వారిని ఇబ్బందులకు గురి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మరోసారి అభివృద్ధి చేసిన వారిపై అసత్య ప్రచారాలు చేస్తే వారికి గ్రామ ప్రజలు తగిన శాస్తి తప్పదు అని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నారగాని శ్రీనివాస్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నెవరు గొమ్ముల ప్రభాకర్ రావు,ఊర సతీష్ రావు,కిన్నెర మని, కొక్కిరాల దేవేందర్రావు,బిఆర్ఎస్ నాయకులు గ్రామ పార్టీ కార్యదర్శి రావుల కిషన్, సంఘాన్ని వేణు,గొడిశాల రంజిత్,దుప్పటి మొగిలి పాల్గొన్నారు.

# ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎంపీ వినోద్‌కుమార్

**కరీంనగర్, ఫిబ్రవరి 21(నినాదం న్యూస్ )**

నగరంలో నిన్న జరిగిన భాగి అగ్ని ప్రమాద ఘటన పట్ల ఏదైనా కుట్ర జరిగిందా లేక ప్రమాదవశాత్తు జరిగిందా... అన్న కోణంలో పోలీస్, జిల్లా అధికార యంత్రాంగం పూర్తి స్థాయి విచారణ చేయాలని మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. కరీంనగర్ నగరంలోని ఇందిరానగర్ లో నిన్న జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని బుధవారం రోజు నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ మేచినేని వనజ అశోక్ రావుతో కలిసి మాజీ ఎంపీ వినోద్ కుమార్ సందర్శించి పరిశీలించారు. నిరుపేద వడ్డెర కులానికి చెందిన బాదిత కుటుంబాలను వినోద్ కుమార్ పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. బాదిత కుటుంబాలందరికి కలిసి రోజు వారి ఖర్చుల కోసం తక్షణ సాయం కింద వినోద్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ తరఫున లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. గతంలో చాలా మంది వచ్చి స్థలాన్ని ఖాళీ చేయాలని వారిని ప్రలోబాలకు గురి చేశారని బాదిత కుటుంబాలు వినోద్ కుమార్ కు విన్న వించారు. దీంతో వినోద్ కుమార్ జరిగిన అగ్ని ప్రమాద ఘటన కుట్ర కోణమా లేకా... ప్రమాదవశాత్తు జరిగిందా అన్న కోనంలో పోలీస్ మరియు జిల్లా యంత్రాంగం విచారణ చేయాలని డిమాండ్ చేశారు. జరిగిన ఘటన కు సంబంధించిన విచారణ పట్ల సిపీని కోరుతామని హామీ ఇచ్చారు. బాదిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అక్కడే వారు నివాసముండేలా తాత్కాలిక ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పోరేటర్ మేచినేని వనజ అశోక్ రావులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ... కరీంనగర్



ఇందిరానగర్ లో కూలీ నాలీ చేస్కుంటూ జీవనం సాగించే పేదల గుడిసెలు అగ్ని ప్రమాదం లో దగ్ధం అవడం చాలా బాధకరం అన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆదుకోవాలని ఆ దిశగా జిల్లా పాలానాధికారి కృషి చేయాలని డిమాండ్ చేశారు. జరిగిన ప్రమాద ఘటన విషయంలో బాధిత కుటుంబాలు చెబుతున్న ప్రకారం కక్ష పూరితంగా జరిగిందా లేదా ప్రమాదవశాత్తు జరిగిందా అన్న కోణం లో పోలీస్ యంత్రాంగం విచారణ చేయాలని సీపీని కోరుతామన్నారు. గతంలో చాలా మంది వచ్చి వారిని గుడిసెలు ఖాళీ చేయాలని... ప్రలోభాలకు గురిచేశారని స్వయంగా మాతోనే బాధిత కుటుంబాలు తెలిపాయన్నారు. వారి కోరిక ప్రకారం పూర్తి స్థాయి విచారణ చేసి పోలీస్ యంత్రాంగం కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వారు జీవనోపాధి కోల్పోతారు కాబట్టి ప్రస్తుతం అక్కడే ఉండేల తాత్కాలిక ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, స్థానిక కార్పోరేటర్ మేచినేని వనజ అశోక్ రావులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రమాద శకలాలను తొలగించి... వారికి నివాసముండేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. బాధిత కుటుంబాలు ప్రస్తుతం అక్కడే ఉండేలా జిల్లా యంత్రాంగం కూడ కృషి చేయాలని కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించి వారికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# మోడీ నాయకత్వాన్ని ప్రజలు విశ్వసిస్తున్నారు !

**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్):** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా, రెబ్బెన మండల కేంద్రంలో బుధవారం రోజున బిజెపి ఆదిలాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ కొలిపాక కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో విజయ సంకల్పయాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలు నరేంద్ర మోడీ గారి నాయకత్వాన్ని విశ్వసిస్తున్నారని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో 400 ఎంపీ సీట్లు గెలుపే లక్ష్యంగా విజయ సంకల్ప యాత్రను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫిబ్రవరి 22వ తేదీన విజయ సంకల్పయాత్ర కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి రానున్నదని తెలిపారు. బిజెపి ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి



సాధిస్తుందని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నుండి నేరుగా గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేస్తున్న ఏకైక ప్రభుత్వం, భారతీయ జనతా పార్టీ ప్రజా ప్రభుత్వం అని అన్నారు. అయోధ్య రామ మందిర నిర్మాణం, 370 ఆర్టికల్ రద్దు లాంటి చర్యలను నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం చేపట్టిందన్నారు. అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, కాంగ్రెస్, టిఆర్ఎస్ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలన్నారు. 17 లోక్సభ స్థానాలలో గెలుపే లక్ష్యంగా బిజెపి రాష్ట్ర శాఖ ఈ బస్సు యాత్రలను నిర్వహించడం జరుగుతుందన్నారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం రోజున సాయంత్రం ఐదు గంటలకు బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సభకు ఈటల రాజేంద్ర హాజరవుతారని తెలిపారు. ఈ సభకు బీజేపీ అభిమానులు కార్యకర్తలు మహిళలు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతిని కేసరి ఆంజనేయులు గౌడ్, జిల్లా కార్యదర్శి కొందారపు బాలకృష్ణ , బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇగురపు సంజీవ్,అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార పరంగా తాండూరు మరింత అభివృద్ధి చెందాలి

### -టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ స్వామి



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 21(నినాదం న్యూస్):** వ్యాపార పరంగా తాండూరు గ్రామం మరింత అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ స్వామి ఆకాంక్షించారు.మంచిర్యాల జిల్లా తాండూరు మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఎస్ ఆర్ ఎలక్ట్రికల్స్ దుకాణం ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.మండల కేంద్రంలో వ్యాపార సంస్థలు ఇంకా అధికంగా ఏర్పాటై మరింత అభివృద్ధిలోకి రావాలని కోరారు.భవిష్యత్తులో తాండూర్ మండలంలో ఎస్ ఆర్ ఎలక్ట్రికల్స్ కు మంచి సక్సెస్ రావాలని,యాజమానులైన సుజిత్,రాకేష్ లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్,తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఇసాక్,ఎంపిటిసి సిరంగి శంకర్,సింగిల్ విండో డైరెక్టర్ మాసాడి తిరుపతి,తాండూరు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాంబయ్య, నాయకులు శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## లక్ష్యసాధనకు కృషి చేయాలి

**సిర్పూర్, ఫిబ్రవరి 21(నినాదం న్యూస్):** విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలని కౌటాల సిఐ సాదిక్ పాషా అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని కౌటాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని ఆయన సూచించారు. పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. జీవితంలో ప్రతి విద్యార్థి క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వారి అనుభవాలను పంచుకున్నారు. కౌటాల ఎస్సై మధుకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్నెట్ తదితర అంశాలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలకిషన్ రావు, రాంబాబు, రవీందర్, అశోక్, రజిత, రాము, పాపయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాతృభాషను ఎప్పుడు మరువకూడదు

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 21(నినాదం న్యూస్):** పుట్టుకతో తల్లినుండి నేర్చుకునే భాషనే ఆ వ్యక్తికి మాతృభాషగా చిరస్థాయిగా ఉంటుందని,ఆ భాషను ఎప్పటికీ మరువకూడదని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్(సి.ఓ.ఈ)బెల్లంపల్లి ప్రిన్సిపల్ ఐనాల సైదులు అన్నారు. పాఠశాల లాంగ్వేజ్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతు ప్రతి ఒక్కరికీ మాతభాషపై పట్టు ఉండాలని అన్నారు. మాతృ భాషలోని సాహిత్యం,గొప్ప కవుల రచయితలు, కళాకారులు వారి రచనలు తెలుసుకోవాలన్నారు.అదేవిధంగా భాషా సంస్కృతి,సంప్రదాయాలను పెద్దవారి నుండి వారసత్వంగా పొందాలని అందుకు వృద్ధులను అడిగి తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం బహుభాషా కవిసమ్మేళనం మరియు పద్యపఠనం నిర్వహించారు.



**ఆకట్టుకున్న బహుభాషా కవిసమ్మేళనం...**

గోండి,లంబాడి,ఉర్దూ,హింది,మరాఠి,తెలుగు భాషల్లో విద్యార్థులు తాము వ్రాసిన కవితలను గానంచేసి అందరిని ఆకట్టుకున్నారు.అదేవిధంగా తెలుగులో పలువురు విద్యార్థులు పద్య పఠనం చేసి తెలుగు భాషపై తమకున్న ప్రేమను చాటుకున్నారు.విద్యార్థులు చురుకుగా పోటీపడి పద్యాలు,కవితలు చెప్పడం పట్ల ప్రిన్సిపల్ ఆనందం వ్యక్తం చేస్తు వారికి చిరుకానుకలు అందజేశారు.వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో గోండి భాషలో పెందూరి ఉమేష్(8వ తరగతి), లంబాడీ భాషలో రాథోడ్ జగదీష్(6వ తరగతి),ఉర్దూ భాషలో మహ్మద్ షహజాద్(6వతరగతి),హిందీ లో రాజులదేవి ఆదిత్య(7వతరగతి), మరాఠి భాష లో జి.అరవింద్ (6వ తరగతి),తెలుగు భాషలో చుంచు సంజయ్, ఐనాల భగవత్(7వ తరగతి), కొండపల్లి కార్తీక్,కుర్సింగ ఆంజనేయ ప్రసాద్,కర్రె సనత్ కుమార్( 6వ తరగతి),ఇస్లావత్ తిరుపతి(8వ తరగతి),రాంటెకి శివప్రసాద్,జాంబోజి యశ్వంత్(9వ తరగతి)తదితర విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో లాంగ్వేజ్ క్లబ్ అధ్యక్షులు సజ్జనపు విజయ్ కుమార్,జెవిపి పొన్నం శ్రీనివాస్,కావ్యం ప్రేమలత,యాస్మిని,హారిక,కాసర్ల రాజేందర్,గోమాస చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు బయలుదేరిన భక్తులు

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 21(నినాదం న్యూస్):** వరంగల్ జిల్లా ఏటూరునాగారం మండలంలోని మేడారంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో జరగనున్న సమ్మక్క,సారలమ్మ మహా జాతరకు జిల్లాలోని గ్రామ గ్రామాల నుండి,పట్టణాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నారు.ఆసియా ఖండంలోనే రెండవ మహా జాతరగా పేరు పొందిన తెలంగాణ కుంభమేళా జాతరకు భక్తులు చిన్న పిల్లలతో సహా కుటుంబాలకు కుటుంబాలే తరలి వెళున్నాయి.ప్రతి రెండు సంవత్సరాలకు మాఘశుద్ధ పౌర్ణమి మాసంలో జరిగే ఈ గిరిజన మహా జాతరను ఎంతో పవిత్రంగా భావించే ప్రజలు ఎన్నో కష్టానష్టాలకు ఓర్చుకొని అమ్మవార్లను దర్శించుకోవడానికి వెళుతుంటారు. 21నుండి 24వరకు జరిగే జాతర ప్రక్రియలో స్వయంగా పాల్గొనడానికి భక్తులు 4రోజులపాటు అక్కడే ఉండి వంటలు చేసుకుంటు ఉంటు,అమ్మవార్ల గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకుంటారు. 21న మేడారం సమీపంలోని కన్నెపల్లి నుండి సారలమ్మను గద్దెలపై ప్రతిష్టించిన రోజు నుండి అసలు జాతర ఊపొందుకుంటుంది ఈ సమయంలో భక్తులు పోటాపోటీన అమ్మవార్లను ప్రతిష్టించిన గద్దెలను తాకి పునీతులవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తుంటారు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా రాష్ట్ర



ప్రభుత్వం పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకుంటుంటారు. 22న గిరిజనుల ఆరాధ్య దైవమైన సమ్మక్కను కంకవనంలో నుండి కోయ పూజారులు కుంకుమ భరిణెలను తీసుకువచ్చి గద్దెపై ప్రతిష్టించడంతో గిరిజన జాతర మహా కుంభమేళా వైభవోపేతంగా జరుగుతుంది.ఈ జాతరను తిలకించడానికి తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి గిరిజనులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ఈసారి జరగబోయే జాతరకు మహిళలు అధిక సంఖ్యలో హాజరుకానున్నట్లు అధికారులు అంచనా వేశారు.కాగా జిల్లాలోని భక్తుల సౌకర్యార్థం మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి బస్టాండ్ ల నుండి భక్తులను మేడారం చేర్చడానికి తిరిగి తీసుకురావడానికి టిఎస్ ఆర్ టి సి సంస్థ సుమారు 300ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు.మేడారం వెళ్లే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేలా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల,చెన్నూరు, బెల్లంపల్లి ఎమ్మెల్యే లు కొక్కిరాల ప్రేం సాగర్ రావు,గడ్డం వివేక్,గడ్డం వినోద్ లు సంబంధిత జిల్లా అధికారులకు సూచించారు.

# పాల్వాయి పార్టీ మారతారా?

**కొమరం భీం ఆసిఫాబాద్ ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ అసెంబ్లీ నియోజక వర్గం నుండి బిజెపి పార్టీ నుండి గెలుపొందిన పాల్వాయి హరీష్ బాబు, పార్టీ మారుతారనే ఊహగానాలు వెలు వడుతున్నాయి. పార్లమెంటు ఎన్నికల్లో నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతా రంటూ చర్చలు జరుగుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లానుండి నలు గురు బిజెపి ఎమ్మెల్యేలుగా గెలుపొం దారు. సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొనసాగుతున్న విజయ సంకల్ప బస్సు యాత్రలో పాల్గొనక పోవడం, ఈ సంకల్ప యాత్రలో బండి సంజయ్, కేంద్రస్థాయి నాయకులు పాల్గొంటున్న సమయంలో హరీష్ బాబు ఈ యాత్రలకు గైర్హాజరు కావడంతో, అనుమానాలు రేకెత్తిస్తున్నా యి, ఇదే సమయంలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కలవడం ఊహాగానలకు తెర తిస్తున్నది. 2018 లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి ఓడిపోయిన హరీష్ బాబు, అటు తర్వాత కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. 2023 అసెంబ్లీ ఎన్నికలలో సిర్పూర్లో త్రిముఖ పోటీ నెలకొన్నది. బి. ఎస్ .పి. పార్టీ అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ,ఇక్కడి నుండి పోటీ చేయడంతో , అనూహ్యంగా,త్రిముఖ పోటీలో పాల్వాయి హరీష్ బాబు గెలవడం జరిగింది. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో విజయ సంకల్ప బస్సు యాత్రలో హరీష్ బాబు హాజరు కాకుండా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ కలవడంపై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి,హరీష్ బాబు పార్టీ మారుతారు అనే ఊహాగానలకు అవకాశం కల్పిస్తున్నది. నియోజక వర్గం అభివృద్ధి కోసం,వంతెనల నిర్మాణం కోసం ముఖ్యమంత్రి నీ కలవడం జరిగింది అని అంటున్న,నిజానికి విజయ సంకల్ప యాత్ర లో పాల్గొనకుండా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ కావడంతో హరీష్ బాబు పార్టీ మారుతారు అనే విషయం రూఢి అవుతున్నది.

# గంగపుత్రుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్):**
రెచినీ గంగపుత్రుల సమస్యలు సభ్యత్వాలు లేక ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు,వివిధ రకాల ఇన్సూరెన్స్ లు మత్స్యకారులకు సకాలంలో అందక తమ బతుకులు దుర్భరంగా మారాయని రేచిని గంగపుత్రులు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు వివరించారు. ఈ సందర్భంగా ఆయనకు బుధవారం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వం ఎన్నిసార్లు ప్రతిపాదనలు పంపినా,గత ఎమ్మెల్యేకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా కూడా తమ పట్ల దయ చూపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాలని ఎమ్మెల్యేకు



వివరించారు. అందుకే నాటి దొరల పాలన ప్రభుత్వాన్ని గద్దెదించి ప్రజా పాలన ప్రభుత్వాన్ని నిర్మించేందుకు తాము కూడా ఎంతో శ్రమించామని తెలిపారు. గత ప్రభుత్వం ఫిషరింగ్ ఫెడరల్ చైర్మన్ పిట్టల రవీందర్ రావడం గంగపుత్రులకు పూర్తిగా అన్యాయమే జరిగిందని, ఈ ప్రజా పాలన ప్రభుత్వమైన గంగపుత్రులకు సముచిత స్థానం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ను కోరారు. గంగపుత్రుల సమస్యలను సమరసంగా ఆలకించిన ఎమ్మెల్యే వినోద్ గంగపుత్ర సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని, ఈ విషయమై గంగపుత్రుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన వారిలో మండల అధ్యక్షులు ఆ న ం ద్ , నా య ం క ం ల ం మల్లేష్,పోషం,రమేష్,సంతోష్,రాజన్న, వాగయ్య,హరీష్,శంకర్ తదితరులు ఉన్నారు.

# తనివి తీరా చూసి.... తనువు చాలించిన రత్నకుమారి

**మునగాల,ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్):** మునగాల మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం పురవీధుల్లో సాగుతున్న ఆంజనేయ స్వామి శోభాయాత్రను చూడటానికి ఆత్రుతగా వచ్చి అక్కడికక్కడే కుప్పకూలి మహిళ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకెళ్తే... మునగాల మండల కేంద్రానికి చెందిన సిపిఎం నాయకులు ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యాపారవేత్త ఎల్వి ప్రసాద్ సతీమణి రత్నకుమారి(65) ఎటువంటి తీవ్రతరమైన ఆరోగ్య సమస్యలు లేకుండా ప్రశాంత జీవనాన్ని గడుపుతుండేది. మంగళవారం శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయం వారు నిర్వహించే హరే రామ సంకీర్తన కార్యక్రమంలో భాగంగా సాయంత్రం గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రను, ఆంజనేయ స్వామిని దర్శించుకోవాలని నిష్టతో ఉదయం నుంచి పూజా కార్యక్రమాలు నిర్వహించి శోభాయాత్ర తన ఇంటి ముందు నుంచి సాగిపోతున్న క్రమంలో స్వామికి నైవేద్యం సమర్పించాలని ఆత్రుతగా భవనం పైనుంచి కిందికి వచ్చి ఆంజనేయ స్వామి చూస్తూనే అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. అది



గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు ఉటాహుటిన హాస్పిటల్ కి తరలించిన అప్పటికే ఆమె మృతి చెందినదని బంధువులు తెలిపారు. బహుశా ఆతృతగా వచ్చే క్రమంలో శరీరం అలసటకు, ఆయాసంకు గురై గుండెపోటు కు గురై ఉండొచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ సంఘటన పలువురిని కన్నీటి పర్వాంతం చేయడంతో పాటు గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. మృతురాలికి భర్త, ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. బుధవారం రత్నమాల మృతదేహంపై పలువురు రాజకీయ ప్రముఖులతో పాటు, గ్రామ పెద్దలు, ఆర్యవైశ్య ప్రముఖులు, సిపిఎం నాయకులు ఎర్ర జెండా కప్పి పూలమాలలతో ఘనంగా నివాళు లర్పించారు. లకుమారపు రత్నకుమారి ఆకస్మిక మరణం,అంత్యక్రియల నేపథ్యంలో మునగాల మండల కేంద్రంలో ఉన్న అన్ని కిరాణా షాపులు బుధవారం స్వచ్ఛందంగా బంద్ ప్రకటించి రత్నమాల అంతిమయాత్రలో పాల్గొన్నారు. అంతిమయాత్రను కోలాటం డబ్బు సప్పులతో అంగరంగ ఎ ా ు బ , ు వ ం గ ా నిర్వహించారు. అంతిమయాత్రలో సిపిఎం నాయకులు నాయకులు, ఆర్యవైశ్యులు, వాసవి క్లబ్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి



**చౌటుప్పల ఫిబ్రవరి 21(నినాదం న్యూస్):**
చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 18వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మీ, మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్, కౌన్సిలర్ ఉబ్బు వరమ్మా వెంకటయ్య, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, అంతటి విజయలక్ష్మి బాలరాజు, పోలోజు వనజ అనిల్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేన రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సూర్య నరసింహా గౌడ్, బాలు మహేంద్ర,మొగుదాల రమేష్ గౌడ్, రావుల స్వామి, మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దగోని రమేష్ గౌడ్ తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సిద్ధ సమాధి యోగ

## తరహాలో సైదయ్య ప్రకృతి యోగ




**మిర్యాలగూడ ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్ ):**
మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు లో గల మేరెడ్డి రామచంద్రారెడ్డి గ్రంథాలయం పై భాగాన, యోగా క్లబ్ మిర్యాలగూడ షెడ్డు లో సుమారు 40 మంది సభ్యులతో ఈనెల 19 నుంచి సిద్ధ సమాధి యోగ తరహాలో సైదయ్య ప్రకృతియోగనిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. 9 రోజులపాటు నిర్వహిస్తామ న్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన యోగ క్లబ్ ద్వారా నిర్వహిస్తున్న ప్రకృతి యోగ కు స్పందన లభిస్తుందన్నారు. మిర్యాలగూడలో సిద్ధ సమాధి యోగ తరహాలో సైదయ్య ప్రకృతి యోగ నిర్వహించాలని అందరూ యోగవైపు ప్రయాణం చేసి అమృత హారం తీసుకోవాలని, ఆరోగ్య రక్షణ కోసం యోగ నిత్యజీవితంలో నిత్యవసర వస్తువులు, ఏ విధంగా అవసరమో అదే విధంగా యోగా కూడా నేర్చినట్లయితే ఎటువంటి రోజువారి వేసుకునే టాబ్లెట్ లేకుండా హాస్పటల్ కు పోకుండా జీవనం గడపాలని గురువు సైదయ్య తెలిపారు. సహకరించిన ప్రధాన గురుజి చీదల్ల వెంకటేశ్వర్లు,గురూజీ కోల సైదులు ముదిరాజ్, గురూజీ కంచర్ల వెంకటేశ్వర్లు, గురూజీ సముద్రాల నాగభూషణం, గురూజీ పంతులు నాయక్, గురూజీ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, గురూజీ ఎంవీఎస్ సురేంద్రబాబు, గురూజీ కంటే ప్రభాకర్, గురూజీ సంపతి వెంకట్ రెడ్డి, గురూజీ అల్లంపల్లి శ్రీనివాస్, గురూజీ జైని శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.